

# *CGM Message*


*The tribal communities are economically backward and live a life of speculation dependent mainly on primitive agriculture, forests and livestock for livelihood. The rapid dimunition in forest resources and primitive agricultural practices adopted by them result in lower productivity leading to rampant migration. These tribals are governed by their own social norms and largely having self contained economy.*

*Nabard is associated with various tribal development programmes so as to promote sustainable participatory livelihood based opportunities for the tribals and reduce migration. One such initiative of NABARD is to improve the quality of life of tribals by using WADI development approach, i.e. increasing the agricultural productivity through promotion of appropriate technologies like tree based farming, sustainable agriculture and adopting water harvesting technologies to improve their socio economic conditions and reduce migration. NABARD Telangana*

*Regional Office is implementing 82 tribal development projects with the support of 75 NGOs and has sanctioned a cumulative grant of Rs.21242.578 Lakhs and loan component of Rs.1423.50 Lakhs This Booklet is an attempt to compile a few success stories under tribal development project implemented in Jaheerabad supported under NABARD Tribal Development Programme which I am sure will be an inspiration to not only the tribal community but also to other stake holders in appreciating the holistic efforts of NABARD in fostering agriculture and rural development in the State. I appreciate the efforts made by SEED in compiling this document.*

**Dr.P.Radhakrishnan**
*Chief General Manager*
*NABARD, Telangana*

# *DDM Message*





నాబార్డు మాజీ సీజీఎమ్ వి.వి.ఎస్. సత్యనారాయణ టేకుల తాండా క్షేత్ర సందర్భన



నాబార్డు మాజీ ఏజీఎమ్ శ్రీ ఉమామహేశ్వరరావు, ప్రాజెక్ట్ ఏపిఎంఐపీ డైరెక్టర్ మాతోట ప్రారంభం

# బంజర సంస్కృతికి చేయూత

తరతరాలు బంజర సంస్కృతికి సాంప్రదాయాలకు జీవం పోయటం కోసం సీడ్ స్వచ్ఛంద సంస్థ అనేక కార్యక్రమాలను చేపట్టింది. తరిగిపోతున్న సహజ వనరులు అవగాహన రహితం ఉన్న బంజరు భూములను వదిలేసి 'గుడుంబాను' జీవన విధానంగా పెంచుకొని జీవిస్తున్న 'లంబాడి' (బంజార) లను ఏకతాటిపై ఉంచి వారికి ఉన్న సహజ వనరులను పునరుద్ధరణతోపాటు సుస్థిర ఆదాయ మార్గాలను వాటి అవకాశాలను పెంపొందించటానికి మరియు వారి బ్రతుకుల్లో వెలుగులు నింపటానికి సీడ్ స్వచ్ఛంద సంస్థ 2011 సం॥లో హుస్నాబాద్ మండలంలో హుస్నాబాద్, భీమదేవురపల్లి మండలాల్లో ఉన్న గిరిజనుల్లో వెలుగులు నింపుతున్న మాతోట కార్యక్రమంలో దాదాపు 16 తండాల్లో 8 గ్రామ పంచాయితీల్లో ఉన్న 500 కుటుంబాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయటం జరిగింది.

గీతం : మండలానికి జిల్లాకు దూరంగా ఉన్న గిరిజనులను వారికున్న చిన్న కమతాలను క్షీణించిన నీటి వనరులు ఏండ్ల తరబడి పడవబట్టిన వారి భూములు ఆర్థిక స్థోమత లేక ఉన్న భూమిలో సగానికి పైగా పడవపెట్టి 'వీడుంబాయ్' జీవనాధారంగా బ్రతుకుతూ ఉన్న తరుణంలో పెద గిరిజనులు వారి ఆదాయం అంతంత మాత్రంగా ఉండేది. దీనిలో వారి కుటుంబ పోణషకై భూమిని వదలి గ్రామానికి 45 కి.మీ. దూరంలో ఉన్న కరీంనగర్, వరంగల్ పట్టణాలకు జీవనోపాధుల కొరకు వలసలు వెళ్లి అసంఘటిత, దిక్కుతోచని పరిస్థితిలో జీవన విధానం గడుపుతుండేవారు. దీనికి తోడు సరిగా పంటలు ఉత్పత్తులు రాక అప్పులతో సతమతమయి గడుపుతూ వ్యాపారం ఒకవైపు వలసలు మరియొకవైపు వారి జీవితాలను చిన్నాభిన్నం చేసినది. ఈ మండలాలలో గిరిజనులు జనాభా 35 నుండి 45 శాతం ఉన్నారు. 16 తండాల జనాభా.... మంది జనాభా..... జిల్లా గిరిజనుల జనాభా?... ఈ తరుణంలో నాబార్డు ఆర్థిక సహకారంతో సీడ్ స్వచ్ఛంద సంస్థ వారి జీవితంలో 'వలసలు' నింపటానికి 'మాతోట' కార్యక్రమం అమలు చేయటం జరిగింది.



## విజయపథంలో - మాతోట కార్యక్రమం :

మామిడితోటలు వేశాక ఈ గిరిజనుల్లో ఆత్మ విశ్వాసం పెరిగింది. వ్యవసాయశాఖ ఉద్యానవనశాఖ వారి సహకారాలతో ట్రాక్టరు, కూరగాయలు, విత్తనాలు తీసుకొని అంతర పంటలుగా సాగుచేసి దానితో పాటు నాబార్డు ఆర్థిక సహకారంతో అంతర పంటలుగా బొబ్బర, పెసర, మరియు పల్లీలను సాగుచేసి అధిక లాభాలు గడిపారు. కొందరు, సూక్ష్మ సేద్యం ద్వారా వినియోగించుకుంటున్నారు. మామిడి కొమ్మలు విస్తరించుకుంటూ ఎప్పటికప్పుడు కొమ్మలు కత్తిరింపుచేస్తున్నారు. దానిలో చెట్లు బలంగా ఎదిగేలా జాగ్రత్తలు తీసుకుంటారు. దాచిన ఆకులను యొక్కల పాదుల్లో వేసి వాటిని సహజ ఎరువుగా మారుస్తూ వర్మికంపోస్టు పీపాలను ఏర్పాటుచేసుకొని సేంద్రియ ఎరువుల ద్వారా నాణ్యతగల మామిడి దిగుబడి పొందేలా చేస్తున్నారు.

### మాతోటల అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలు

- కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, అంతర పంటల్లో మెలకువలు, మామిడి తోటల యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిచ్చారు.
- ఉపాధి హామీ పథకం ద్వారా వరద కట్టలు నిర్మించుకున్నారు.
- వ్యవసాయానికి  సీడ్ సంస్థ ద్వారా ట్రాక్టర్ ఏర్పాటు చేయగా రైతు డీజిల్ ఖర్చు భరించి పొలాన్ని దున్నుకుని సాగు వ్యవసాయం ఖర్చు తగ్గించుకున్నాడు.



### కొండల్లో, కోనల్లో, బోయల్లో చిగురించిన తోటలు

మూచెర్వు తండా దుబ్బతండాలు మండలానికి 15 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడ భూములు ఎత్తుపల్లాలతో కూడి రాళ్లరప్పలతో కూడి లోయలతో ఉన్నవి. ఇక్కడ మొత్తం జనాభా 742 వీరు అరకొర నీటి వసతులను సాగుచేస్తున్నారు. సగానికి పైగా ఉన్న భూములన్నీ బంజర భూములన్నీ పెట్టి చిన్న కమతాలను పెట్టి ప్రత్తి, వరి పొలాలు సాగుచేస్తున్నారు. అతి తక్కువగా ఉన్న నీటిని వినియోగించుకుంటూ అవగాహన రాహిత్యం కలిగి ఉండి, ఎక్కువ పెట్టుబడులతో అధికంగా అప్పులుచేసి, గుడుంబాలను జీవనాధారంగా జీవితాలను గడుపుతూ వ్యవసాయంలో లాభసాటి లేనందున దగ్గర ఉన్న పట్టణాలకు వలస వెళ్ళి ఆటలూ, ఇతర భవన కూలీలుగా జీవనం సాగిస్తూ ఉండేవారు. వారికిచ్చిన ప్రభుత్వ బంజరు భూములో వ్యవసాయం చేస్తూండేవారు. తరుచుగా వచ్చే కరువు వారి జీవితంలో ఆదాయ మార్గాలను క్షీణింపజేసేది.

### రైతుల స్పందన

"మాతోట కార్యక్రమం ద్వారా నాబార్డు సహకారంతో సీడ్ సంస్థ మాకు అన్ని విధాలుగా తోడ్పాటునందించి మా జీవన విధానంలో మార్పును తీసుకువచ్చింది. పండ్లతోటల పెంపకం  ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. అంతరపంటలతో నికరాదాయం పొందుతున్నాం. కరువు పరిస్థితుల్లో కూడ ఎటువంటి ఇబ్బంది పడలేదు."

**– టేకులతండా మాతోట గ్రామాభివృద్ధి కమిటీ**

# మాతోటలో సరిరామ్ కెవరూ సరిరారు

మల్బెరు తండాకు చెందిన మాలోతు సరీరామ్‌కి 4 ఎకరాల పొలం ఉంది. సరైన చదువు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక సాగుచేసే స్తోమత లేక రెండుఎకరాల్లో అప్పు చేసి పత్తి వేశాడు. వానలు పడక పంట దిగుబడి తగ్గి పెట్టుబడి కూడా మిగలక 40 వేలు అప్పు మిగిలింది. 2013లో నాబార్డ్ కరీంనగర్ జిల్లా అధికారి సీడ్‌సంస్థ ద్వారా సరీరామ్‌కి మాతోట ప్రాజెక్టు గురించి వివరించి ఒప్పించారు. ఒక ఎకరంలో 73 మామిడి మొక్కలను ఇచ్చి నాటించారు. నీటి సరఫరా కోసం పైపులను కూడా నాబార్డ్ సమకూర్చింది. దీంతో సరీరామ్‌కి సాగుపై ఆసక్తి కలిగింది. అంతరపంటలుగా బొబ్బర్లు పండించాడు. బహుళ పంటలు పండించడం వల్ల నేల సారవంతమవుతుందని 'సీడ్స్'ద్వారా తెలుసుకొని పల్లీపంట, కూరగాయలు పండించ సాగాడు. అంతర పంటల వల్ల వచ్చిన ఆదాయంతో గతంలో పత్తి పంట కోసం చేసిన అప్పు మొత్తం తీర్చాడు.

| సరీరామ్ కి వచ్చిన ఆదాయం | |
|---|---|
| మామిడి పండ్ల అమ్మకం పై | రూ. 11,500 |
| అంతర పంట బొబ్బర్లపై | రూ. 62,000 |
| **మొత్తం** | **రూ. 73,500** |
| **నాబార్డ్ సహాయంతో సరీరామ్ ప్రగతి** | |
| నాలుగు ఏండ్లపాటు పండ్లతోటల నిర్వహణ వ్యయం | రూ. 1314 |
| అంతరపంటలకు అందిన సాయం | రూ. 3000 |
| ఎరువుల కోసం | రూ. 10,400 |
| వాటర్‌పైప్‌ల కోసం | రూ. 3500 |
| **మొత్తం పెట్టుబడి** | **రూ. 21,134** |

### మా తోట వల్ల సరీరామ్ ఏం సాధించాడు

- తొలి సంవత్సరంలోనే అంతర పంటపై ఆదాయం రావడంతో రెండవ సంవత్సరం పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన అవసరం రాలేదు.
- పంట మార్పిడి విధానం పాటించడం వల్ల భూసారం పెంచాడు.
- అంతర పంటలపై ఆదాయం రావడంతో స్వయం సమృద్ధి సాధించాడు.
- రేండేళ్ళలో నాబార్డ్ నుండి 18,125 సాయం పొంది దిగుబడిపై రూ. 70వేలు ఆదాయం పొందాడు.
- భూమి ఉన్నప్పటికీ పెట్టుబడి పెట్టే స్తోమత లేక వ్యవసాయ రంగంలోని అవకాశాలు తేలీక తీవ్ర ఒత్తిడికి గురైన ఈ రైతు సీడ్ సంస్థ ఇచ్చిన అవగాహనతో నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేడు ధైర్యంగా అంతర పంటలు పండిస్తూ మామిడి తోట పెంచుతున్నాడు.
- వ్యవసాయ పద్ధతులపై సీడ్ సంస్థ శిక్షణ ఇవ్వడంతో గతంలో పత్తి మాత్రమే పండించి నష్టాల పాలైన ఈ రైతు నేడు మిశ్రమ పంటలు పండిస్తూ లాబాలు పొందుతున్నాడు.





రైతు పేరు : మాలోతు సరీరామ్
గ్రామము : మల్చెరు తండా (రేగొండ)
మండలం : అక్కన్నపేట
మార్పు : మాతోట వల్ల మామిడి పండ్ల దిగుబడి మరియు అంతర పంటల వల్ల 2011-2017 వరకు పొందిన ఆదాయం రూ. 88,500

# అంతరపంటలతో పెరిగిన ఆదాయం

నాబార్డు ఆసరాతో కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మండలంలోని 8 గ్రామ పంచాయతీలలో, 16 తండాలలో మాతోట కార్యక్రమం 2011 నుండి సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారు. మల్లంపల్లి గ్రామం నుండి టేకులతండా 60 కి.మీ. దూరంలో ఉంటుంది. దీనికి పక్కా రోడ్డు కూడ లేదు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఇక్కడ 50 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. మాతోట కార్యక్రమము రాక ముందు ఇక్కడ భూములు పడావుగా ఉండేవి. కొన్ని భూములలో రైతులు ఎక్కువగా ప్రత్తి సాగు చేసి అప్పుల పాలయ్యేవారు. గ్రామంలో పారిశుద్ధ్యం కూడా సరిగాఉండక అనారోగ్యం పాలయ్యేవారు ప్రజలు.

నాబార్డు రైతులను ఒప్పించడం వల్ల పండ్లతోటల సాగుకు 14 మంది రైతులు ముందుకు వచ్చారు. మాతోట గ్రామాభివృద్ధి కమిటీల ద్వారా వీరికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, వారి యొక్క ప్రవర్తనలో మార్పులు తీసుకొచ్చారు.

## ప్రయోగాత్మక సాగు

ఈ సంవత్సరము 14 ఎకరాలలో మామిడి తోటల పై మొదటి దశ దిగుబడి ఒక్కొక్క రైతుకు రూ. 8000/- నుండి 10000/- వరకు ఒక ఎకరానికి ఆదాయం వచ్చింది. అంతర పంటలుగా నాబార్డు వారి సహకారంతో బొబ్బర, వేరుశెనగ పంటలను రైతులు పండించారు. ఎప్పుడూ పండించే ప్రత్తిని వదిలి అంతర పంటగా వేరుశెనగను ఒక మోడల్‌గా ఖరీఫ్ సీజన్‌లో టేకులతండాలో మా తోట రైతులు మాలోతు లాలూ, మాలోతు బాలయ్య, మాలోతు రమేశ్, మాలోతు సరిరామ్ 7 ఎకరాలలో సాగు చేశారు.

## ఊహించని ఆదాయం

సీడ్ సంస్థ వ్యవసాయ శాస్త్రవేత్తల, అనుభవజ్ఞుల సలహాలు, సూచనల ప్రకారం పంటలు పండించడంతో ఎకరానికి 4.5 క్వింటాళ్ళ వరకు దిగుబడి వచ్చింది. దీనికి మార్కెట్‌లో రబీ సీజన్‌లో డిమాండ్ బాగా ఉంటుంది. దానిలో మార్కెట్‌లో ధర రూ. 5500-6000లు రాగా, ఒక్కొక్క రైతుకు రూ. 24000-25000 వరకు లాభం వచ్చింది.





# లచ్చీరామ్ పంట పండింది



| | |
|---|---|
| రైతు | – భూక్యాలచ్చీరామ్ |
| గ్రామం | – మల్చెర్ తండా |
| మండలం | – మఅక్కనపేట |
| జిల్లా | – రేగొండ(జీపీ), కరీంనగర్ |



భార్య, బిడ్డతో మాతోటలో అంతరపంటలు సాగుచేస్తున్న లచ్చీరామ్

భూక్యా లచ్చీరామ్‌కు సాగుకు యోగ్యమైన మూడెకరాల భూమి ఉంది. కానీ సేద్యం చేసే ఆర్థిక స్తోమత లేక కొంత మేర కూరగాయలు పండించుకుంటూ కూలీ పనులకు వెళ్లేవాడు. 2012లో 'సీడ్' సంస్థ లచ్చీరావ్ పరిస్థితి చూసి "బంగారం లాంటి మీ నేలను వృధాగా వదిలేయవద్దు. పండ్లతోటలు పెంచుకునే దారి చూపుతామని భరోసా ఇచ్చింది. నాబార్డ్ ఆర్థిక సాయంతో 'మాతోట' ప్రాజెక్టుని అతని ఎకరం భూమిలో అమలు చేసింది. మామిడి మొక్కలు నాటించారు. అవి కాతకు రావడానికి ఐదేళ్ళు పడుతుంది. కాబట్టి ఈ లోపు ఆ రైతు జీవనోపాధి కోసం బొబ్బర్లు సాగు చేసుకునేలా విత్తనాలు ఇచ్చారు.

వ్యవసాయంపై ఆసక్తి కలిగించేలా రైతు కుటుంబానికి అవగాహన కల్పించడం కోసం శిక్షణ ఇచ్చి ఇతర ప్రాంతాలలో విజయవంతమైన మామిడి తోటలను చూపించారు.

దీంతో లచ్చిరామ్ వ్యవసాయంపై దృష్టి పెట్టాడు. ఉద్యాన, వ్యవసాయ శాఖల సాయంతో నీటి సరఫరా, పైప్‌లు, డ్రిప్ సౌకర్యం కూడా పొంది ఒక క్రమ పద్ధతిలో అంతరపంటలు పండించసాగాడు. సేంద్రీయ పద్ధతుల ద్వారా నేల సారం పెరుగుతుందని సీడ్ సంస్థ ప్రతినిధులు నచ్చచెప్పారు. 90% ఎరువులు సేంద్రీయ పద్ధతులలోనే పంటలకు అందించి దిగుబడి పెంచుకున్నారు. ఇప్పుడు వృధాగా పడివున్న లచ్చీరామ్ భూమి వివిధరకాల పంటలతో కళకళలాడుతోంది.మామిడి పండ్లు అందివచ్చాయి. 2015లో మామిడి పండ్ల అమ్మకంపై రూ.16వేలు ఆదాయంపొందాడు. మామిడి పండ్లదిగుబడిని తానే స్వయంగా హుస్నాబాద్‌కి తరలించి అమ్ముకుంటున్నాడు. కొడుకు, బార్యతో కలిసి మరో రెండెకరాల్లో అంతరపంటలు సాగుచేయడానికి ఆర్థిక స్తోమత కలిగింది.

## మాతోట ప్రాజెక్టు వల్ల ఫలితం

- లచ్చీరామ్ మా తోట ప్రాజెక్టు చేయడం వల్ల సుస్థిర ఆదాయం పొందగలుగుతున్నాడు.
- గతంలో చేసిన బ్యాంకు రుణం 10వేలు తీర్చాడు.
- సీడ్ సంస్థ చేస్తున్న ఆరోగ్య అవగాహన కార్యక్రమాల వల్ల మద్యం అలవాట్లను మానుకొని వ్యవసాయంపై దృష్టి పెట్టారు.
- తండాలో గుడుంబా తయారీ తగ్గింది.
- కుటుంబంలో అందరికీ బ్యాంకు ఖాతాలున్నాయి. పంట బీమాయోజన ఉపయోగించుకుంటున్నారు.
- కర్నూల్ జిల్లా లో క్షేత్ర పర్యటనకు వెళ్లి అక్కడి సాగుపద్ధతులు, వ్యవసాయాభివృద్ధిని తెలుసుకుంటున్నారు.



**2017లో మామిడి సాగుపై ఒక ఎకరాకి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. దానిని మార్కెట్‌కు తరలిస్తున్న భూక్యా లచ్చీరామ్**

# భూసారం పెంచిన భూక్యా జామ్లా

**మల్చెరు తండాలో సాగునీటి వసతి తక్కువ దాంతో ఆ ప్రాంత రైతులు ఎక్కువగా పత్తి పంట తప్ప వేరే పంట వేయడానికి సాహసం చూపరు.**

భూక్యా జామ్లా కూడా తనకున్న మూడెకరాలలో పత్తి పంట వేసి సరైన దిగుబడి లేక నష్టాల పాలై అప్పులు మిగుల్చుకున్నాడు. ఈ నేపథ్యంలో సీడ్ సంస్థ ఆ రైతుకు ధైర్యం చెప్పి పండ్ల తోటలపై అవగాహన కల్పించి 2012లో మా తోట లబ్ధిదారునిగా చేశారు. నీటి వసతి లేక మామిడి మొక్కలను పెంచడానికి ఇబ్బంది పడుతుండటంతో పక్క రైతు పోలంలోని బోరునుండి పైపుల ద్వారా నీటిని రప్పించి సాగుచేసుకునేలా జామ్లాకు అవగాహన కల్పించడంతో పాటు పైప్‌లైన్‌లకయ్యే వ్యయంలో సగం నాబార్డ్ భరించి తోడ్పాటు అందించారు. నీటి సదుపాయం ఉండటంతో ఈ రైతు మామిడి తోట మధ్య అంతర పంటగా బొబ్బరు వేశాడు. భూక్యా జామ్లాకు ఒక ఎకరం మాతోట నిర్వహనకు మూడేళ్ళలో నాబార్డ్ ద్వారారూ. 16వేలు ఆర్థిక సాయం అందగా ఈ రైతుకు అంతరపంటల దిగుబడిపై రూ. 63వేల ఆదాయం వచ్చింది.

### మా తోట - మార్పు

- గతంలో కంటే మా తోట వల్ల భూక్యా జామ్లాకుటుంబ ఆదాయం 60శాతం పెరిగింది.
- సాగుపైనే దృష్టి పెట్టడంతో తండాలో గుడుంబా తయారీ తగ్గింది. మద్యం అలవాట్లు కూడా క్రమంగా తగ్గుతున్నాయి.
- గిరిజనుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై అవగాహణ కలిగింది.
- పెట్టుబడి లేక సాగు చేయడానికి ముందుకు రాని రైతు నేడు అంతరపంటల ఆదాయం పెరగడంతో సాగు విస్తీర్ణాన్ని కూడా పెంచుకున్నాడు. మిశ్రమ పంటలపై దృష్టిసారించాడు.
- తండాలోని రైతులందరికీ బ్యాంకు ఖాతాలున్నాయి. ఆర్థిక అక్షరాస్యత సాధించారు. ఉత్సాహవంతులైన యువకులను బ్యాంకుమిత్రగా ఎంపికచేసి తండాలోని రైతుల ఇంటిముంగిట బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నారు.
- బ్యాంక్ మిత్రల వల్ల గిరిజన రైతులు తమ ఆదాయాన్ని బ్యాంకులో పొదుపు చేసుకొవడానికి దూర ప్రాంతాలకు వ్యయ ప్రయాసలతో వెళ్లాల్సిన పని తగ్గింది.
- మా తోట ప్రాజెక్టు వల్ల సుస్థిర ఆదాయం పొందడంతో పిల్లలను స్కూళ్లకు పంపుతున్నారు. స్వయంసహాయక బృందాలు పెరగడమే కాక బలోపేతమవుతున్నాయి.
- పొదుపు పెనగడంతో గ్రామీణ ఆర్థిక స్థాయి పెరుగుతోంది.
- కరీంనగర్, హైదరాబాద్ వైపు వలసలు పోవడం తగ్గింది.
- పండ్ల తోటల సాగుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సామాజిక కట్టుబాట్లు ఏర్పాటు చేసుకున్నారు. మామిడి తోటల మధ్య పశువులను తోలిన వారికి 1000/–జరిమానా.
- తండాలో రైతు క్లబ్‌లను ఏర్పాటు చేసి వారి సమస్యలు వారే పరిష్కరించుకుని ఐక్యతా భావంతో అభివృద్ధి పథం వైపు అడుగులు వేసేలా సీడ్ సంస్థ కృషి చేస్తుంది. మామిడి కాయలను మార్కెట్ చేసుకోవడానికి రైతు క్లబ్‌లు ఉపయోగపడుతున్నాయి.
- తండాలో అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛ గ్రామంగా మార్చారు.

| భూక్యా జామ్లా కి వచ్చిన ఆదాయం | |
|---|---|
| మామిడి పండ్ల అమ్మకం పై | రూ. 11,500 |
| అంతర పంట బొబ్బర్లపై | రూ. 62,000 |
| **మొత్తం** | **రూ. 73,500** |
| **నాబార్డ్ సహాయంతో భూక్యా జామ్లా ప్రగతి** | |
| నాలుగు ఏండ్లపాటు పండ్లతోటల నిర్వహణ వ్యయం | రూ. 1314 |
| అంతరపంటలకు అందిన సాయం | రూ. 3000 |
| ఎరువుల కోసం | రూ. 10,400 |
| వాటర్‌పైప్‌ల కోసం | రూ. 3500 |
| **మొత్తం పెట్టుబడి** | **రూ. 21,134** |

రైతు పేరు : భూక్యా జామ్లా
గ్రామము : మల్చెరు తండా
మండలం : అక్కన్నపేట
మార్పు : మాతోట వల్ల మామిడి పండ్ల దిగుబడి మరియు అంతర పంటల వల్ల ఏడాదికి రూ. 73,500 ఆదాయం పొందారు





# మా తోట-గిరిజనుల అభివృద్ధి బాట



**ఐదేళ్ళ క్రితం అవన్నీ  పడావు భూములు.సాగు చేద్దామన్నా చిల్లి గవ్వలేక గిరిజనులు కూలీ పనుల కోసం వలస పోయేవారు. సాగుకు పనికి రాని ఆ భూమూలు నేడు పండ్ల తోటలుగా మారి ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాయి. నాబార్డ్ ఆర్థిక సహకారంతో సీడ్ సంస్థ పర్యవేక్షణలో చేపట్టిన మాతోట వల్ల అభివృద్ధి ఫలాలు దిగుబడినిచ్చాయి.**



నాబార్డ్ ప్రోత్సాహానికి గిరిజనుల శ్రమ తోడవ్వడంతో గిరిజనుల పంట పండింది. నాలుగేళ్ళ క్రితం నాటిన మొక్కలు కాతకు వచ్చి అంతర పంటల ఆదాయం చేతికందడంతో తండాలో సంతోషం నిండింది.

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల గడ్డ, మీర్జాపూర్, మల్లంపల్లి, రేగొండ పరిధిలోని 14 గిరిజన తండాల్లో చేపట్టిన మాతోట విజయవంతమైంది. పండ్లతోటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగు, మిశ్రమ పంటల ద్వారా గిరిజనులకు నిరంతరం ఆదాయం వచ్చేలా సీడ్ సంస్థ శిక్షణ ఇవ్వడంతో గిరిజనులు వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. 500 ఎకరాల్లో మామిడి, సపోటా, ఉసిరి పెంచడమే లక్ష్యంగా మా తోట ప్రాజెక్టు మొదలైంది. ప్రస్తుతం 488 ఎకరాల్లో దశల వారీగా ప్రాజెక్టు అమలవుతుంది. మామిడి తోటల మధ్య అంతర పంటలుగా బొబ్బెర్లు, టమాటా, ఉలవలు, నువ్వులు సాగు చేస్తున్నారు. సీడ్ సంస్థ ప్రతినిధులు గిరిజన రైతులకు సూచనలు, సలహాలు, శజక్షణా కార్యక్రమాలు నిర్వహించడమే కాక ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. 2011లో నాటిన మామిడి, సపోటా తోటలు కాతకు వచ్చాయి. 14 ఎకరాల్లో 2015లో కాతకు రాగా మల్లంపల్లి పరిధిలోని 3 గ్రామాత్తో 110ఎకరాల్లో ఫలాలు చేతికంది రైతులు ఆదాయం పొందారు.

# రమేష్ తిరుపతిల ఆదాయం పెరిగింది

| రమేష్‌కి వచ్చిన ఆదాయం | |
|---|---|
| పండ్లతోటపై వచ్చిన ఆదాయం | రూ. 40,200 |
| అంతర పంట బొబ్బర్లపై | రూ. 25,500 |
| **మొత్తం** | **రూ. 65,700** |
| **నాబార్డ్ సహాయంతో తిరుపతి ప్రగతి** | |
| మామిడి పండ్ల అమ్మకం పై | రూ. 24,000 |
| అంతర పంట బొబ్బర్లపై | రూ. 11,500 |
| **మొత్తం** | **రూ. 35,500** |







## రమేష్ ఆదాయం పెరిగింది

టేకుల తండా రైతు రమేష్‌కున్న భూమిలో బావి నీరు తక్కువగా ఉండటంతో సాగు చేయడం మానేశాడు. మాతోట ద్వారా నాలుగేళ్ళ క్రితం ఎకరం భూమిలో మామిడి మొక్కలు నాటాడు. డ్రమ్ముల ద్వారా నీటిని తెచ్చి మొక్కలను కాపాడాడు. అంతర పంటగా బొబ్బెరను సాగుచేశాడు. సేంద్రీయ ఎరువులు నాబార్డ్ సమకూర్చగా శ్రమతో పంటలు పండాంచాడు.

2016లో మామిడి కాయల తొలికాపును అమ్మగా రూ. 10 వేలు అంతరపంటద్వారా 20 వేలు ఆదాయం పొందాడు. “మా తోట ప్రాజెక్టు నా జీవితంలో మార్పు తెచ్చింది. నిరంతర ఆదాయం కొరకు మార్గం ఏర్పడింది. అని సంతోషంగా చెప్పాడు రమేష్.



## తిరుపతి ఆదాయం పెరిగింది


వంకాయతాండా మారుమూల గ్రామం ఇతర వ్యాపారపంటలతో విసిగిపోయిన తిరుపతి నాబార్డు సహకారంతో విరబూసిన మాతోట కార్యక్రమంలో భాగస్వామియై నేడు  మామిడి దిగుబడితో ఆదాయం పెంచుకున్నాడు.

# ఆటో డ్రైవర్ అద్భుత సాగు

నాలుగు ఎకరాల భూమికి సొంతదారు భూక్యా మల్లేష్, కానీ నీటి వసతి లేకపోవడంతో ఆ నేలను అలాగే వదిలేసి ఆటో తోలుకుంటూ బ్రతికేవాడు. కానీ అతని బార్య సునీత మాత్రం ఎలాగైనా తమ భూమిని సాగులోకి తేవాలని కలలు కనేది. ఇతర రైతుల పోలాల్లో పనికిపోయి కష్టపడి పనిచేసేది సునీత. ఆమె కల నిజమయ్యే మార్గం నాబార్డు చూపింది. సీడ్ సంస్థ ఈ దంపతులకు **2011**లో ఎకరానికి సరిపడా మామిడి మొక్కలు ఇచ్చి 'మా తోట'లో లబ్ధిదారులుగా చేర్చారు. అంతర పంటలుగా పెసలు సాగు చేయగా చక్కని ఆదాయం రావడంతో మల్లేష్ వ్యవసాయంపై దృష్టి పెట్టాడు. నీటి కొరత లేకుడా సమీపంలోని వాగు నుండి పైపుల ద్వారా డీజిల్ మోటార్ తో నీరు తోడి తోటలకు అందించడంలో నాబార్డ్ తోడ్పడింది. గత మూడేళ్ళలో నాబార్డ్ రూ.**27,400** సాయం అందించగా అంతర పంటలపై మూడేళ్ళకు **8200** ఆదాయం సాధించి సుస్థిర జీవనం వైపు అడుగులు వేస్తున్నారు ఈ దంపతులు.



భూక్యా మల్లేష్, సునీత



| భూక్యా మల్లేష్ కి వచ్చిన ఆదాయం | |
|---|---|
| నాలుగు ఏండ్లపాటు పండ్లతోటల నిర్వహణ వ్యయం | రూ. 1314 |
| అంతర పంట బొబ్బర్లపై | రూ. 10,400 |
| వాటర్‌పైప్‌ల కోసం | రూ. 3500 |
| **మొత్తం** | **రూ. 73,500** |
| **నాబార్డ్ సహాయంతో భూక్యా మల్లేష్ ప్రగతి** | |
| మామిడి పండ్ల అమ్మకం పై | రూ. 11,500 |
| అంతర పంట బొబ్బర్లపై | రూ. 62,000 |
| **మొత్తం** | **రూ. 73,500** |

### మా తోట వల్ల ఫలితం

- గతంలో వృధాగా పడియున్న భూమి సాగులోకి వచ్చింది.
- నాబార్డ్, సీడ్స్ సంస్థలిచ్చిన అవగాహనతో మల్లేష్ అంతర పంటల సాగులో దూసుకుపోతూ మాతోట కమిటీ చైర్మెన్‌గా ఎన్నికయ్యాడు.
- వీరి పంటల సాగును చూసిన రాష్ట్ర ప్రభుత్వ శాఖలు సాయం అందించడానికి ముందుకొచ్చాయి.
- ఐటిఐ చదివినా ఉద్యోగం దొరక్కపోవడంతో వ్యవసాయంవైపు దృష్టి పెట్టాడు మల్లేష్.
- పదోతరతి చదివిన సునీత కూడా పొలం పనుల్లో భర్తకు సాయం చేస్తూ దిగుబడుల అమ్మకాలలో కీలకపాత్ర పోషిస్తుంది.
- తన భూమికి నీటి వసతి లేకపోవడంతో 200 మీటర్ల దూరం లోని ఊటకుంట నుండి పైపుల ద్వారా నీటిని తెచ్చుకోవడానికి నాబార్డ్ సహకరించడంతో ఈ రైతు పంటలకు నీరందుతుంది.
- మా తోట పట్ల మిగతా రైతులకు అవగాహన కల్పించడంలో మల్లేష్ కృషి చేస్తున్నారు.
- రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా స్ప్రేయర్స్, పైపుల కొనుగోలుకు సాయం అందించింది.
- ఉపాధి హామీ పథకం ద్వారా ఈ రైతుకు ఫారం పాండ్ మంజూరైంది.



**అంతరపంటతో మల్లేష్ కుటుంబం**



# జీవనోపాధులు












NABARD
నాబార్డు వారి ఆద్వర్యంలో సీడ్ స్వచ్ఛంద
సంగ్థ నిర్వాహణలో
గిరిజన అభివృద్ధి ప్రాజక్ట్(SDP)
గొర్రెల పంపిణి కార్యక్రమ
స్థలం: హుస్నాబాద్ : ఫీల్డ్ ఆఫీస్



# ప్రభుత్వ సంస్థల సాయంతో ప్రగతి

**కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ మండలంలో 8 గ్రామాలు, 14 తండాలలో మా తోట కార్యక్రమం అమలు చేస్తున్నారు. 2011 లో మొదలైన పండ్ల మొక్కల పెంపకం, 2014 నాటికి 488 ఎకరాలలో మాతోట కోర్ ప్లాంటేషన్ పూర్తి చేశారు. సీడ్ సంస్థ నాబార్డ్ సహకారంతో హుస్నాబాద్ మండలంలోని గిరిజన తండాల్లో పండ్ల తోటల పెంపకం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. 2011లో ఇక్కడి తండాలలో తండాలలో పడావు పడి, సాగులో లేని భూములను గుర్తించారు. ఈ రైతులకు సీడ్ స్వచ్ఛంద సంస్థ తోటల పెంపకం పై అవగాహన కల్పించడంతో భూములను చదును చేసుకున్నారు.**








### ప్రభుత్వ సంస్థల సాయంతో

సీడ్ సంస్థ ద్వారా మా తోట కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ సంస్థలు, డిపార్ట్‌మెంట్‌లు అగ్రికల్చర్, హార్టీకల్చర్, సోషల్ ఫారెస్ట్, ఇందిర జల ప్రభ, ఎపియంఐపి ల ద్వారా మాతోటరైతులకు సబ్సిడీలను మరియు టేకు మొక్కలను డ్రిప్‌లను, పివిసి పైపులను, ట్రాక్టర్లను, రోటోవేటర్లను, 10 తైవాన్ స్ప్రేయర్లను, 520 పివిసి పైపులను, 300 మందికి అందచేశారు. ఐపియం మరియు వర్మిబెడ్స్‌ను 30 యూనిట్లు, మ్యాంగోకనోపిమేనేజ్మెంట్ క్రింద 15 యూనిట్లు మంజూరు చేశారు. అగ్రికల్చరల్ అధికారులు రాజీవ్ కృషి వికాస్ యోజన పథకం క్రింద గిరిజన రైతులకు మాతోటలోవాటరింగ్ చేయడానికి, దున్నడానికి ట్రాక్టర్‌లను కొనుగోలు చేశారు.

| Sl.No. | Items | NABARD Support | Farmer contribution | |
|---|---|---|---|---|
| 1 | Cultivating with Rotovator | 1500 | Fertilizers | Super 700/-(2 bags) |
| 2 | Ground Nut seed 25 kgs | 2500(Rs. 100/- per kg) | Fertilizers | DAP 1275/- per bag |
| 3 | Inter cultivation | | Inter cultivation | 1000/- |
| 4 | | | Shramadanam | 1000/- |
| | Total | 4000/- | Total | 3975/- |

### హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా సబ్సిడీ పొందిన ఐటెమ్స్



మాతోట కార్యక్రమములో 25 మంది రైతులకు పివిసి వాటర్ క్యారింగ్ పైపులను, 520 పివిసి పైపులను ISOPOM పథకం క్రింద తీసుకున్నారు. పీఎంఆర్‌పీ ద్వారా రూ. 10లక్షల డ్రిప్ పైపులను 30 మంది రైతులకు పంపిణీ చేశారు.

ఇందిర ప్రభ పథకం ద్వారా మాతోట కార్యక్రమంలోని 14 గ్రామాలలోని గిరిజన రైతులకు 8 బోర్ వెల్స్‌ని వేశారు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ద్వారా సామాజిక అడవుల పెంపకం కొరకు నర్సరీల నుండి టేకు మొక్కలను నామమాత్రపు ధరకు కొనుగోలు చేసి 20,000 మొక్కలను మామిడితోటల గట్లమీద నాటించారు.



మాతోట కార్యక్రమంను ప్రారంభిస్తున్న నాబార్డ్ పూర్వ సిజీఎమ్ శ్రీ మోహనయ్యగారు



మాతోట అభివృద్ధి ఫోటో ప్రదర్శనను తిలకిస్తున్న నాబార్డ్ ఎజిఎమ్ డా॥ రవిబాబు మరియు కరీంనగర్ జిల్లా కలెక్టర్ నీతూకుమార్ ప్రసాద్



మాతోటను సందర్శించిన నాబార్డు జీఎమ్ శ్రీమతి తూలిక పంకజ్



మాజీ ఎమ్మెల్యే శ్రీ ప్రవీణ్‌రెడ్డి మరియు జెడి సబ్సిడీకింద అగ్రికల్చర్ ట్రాక్టర్‌ను బహూకరిస్తున్న దృశ్యం



# ABOUT SEED TEXT

# ABOUT SEED TEXT

# గిరిజనంలో మాతోట వెలుగులు

- చైతన్యం నింపుతున్న సీడ్ స్వచ్ఛంద సంస్థ
- పండ్లతోటలు, అంతరు పంటలతో లాభాలు

గిరిజన బతుకుల్లో మాతోట కార్యక్రమం వెలుగులు నింపుతోంది. నాబార్డు ద్వారా చేపట్టిన మాతోట కార్యక్రమాన్ని ఎన్‌జిఓ సీడ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు తీసుకువెళుతోంది. గిరిజనులను చైతన్యవంతులుగా చేయడంలో కీలక పాత్ర వహిస్తోంది. వారిని చైతన్య పరుస్తూ ఉపాధి చూపుతోంది. బీడు భూములను సాగు భూములుగా మార్చి పండ్ల తోటలు పెంచే విధంగా కృషి చేస్తోంది. దీంతో గిరిజనులు రైతులుగా మారి కరువులోనూ లాభాల దిశగా ముందుకు వెళుతూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్



గిరిజనులతో మొక్కలు నాటిస్తున్న సంస్థ సభ్యులు



సాగులోకొచ్చిన పోడు భూములు

పండ్లతోటలతో అధిక లాభాలు



రాళ్ల భూమిని సాగుగా మార్చాం

అంతరపంటలను సాగు చేస్తు...

మా బతుకుల్లో వెలుగొచ్చింది

'మాతోట'తో రైతుల అభివృద్ధి

నాబార్డు ట్రైనీ అధికారి అమిత్

మామిడితోటల పరిశీలన

మాతోట కార్యక్రమాలను పరిశీలించిన నాబార్డ్ అధికారి



వికారాబాద్

మహిళలు నైపుణ్యం అలవర్చుకోవాలి

# 'రైతుల అభ్యున్నతికి నాబార్డ్ కృషి'

హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు 25: గిరిజన రైతుల అభ్యున్నతికి నాబార్డ్ సంస్థ ఎన్జీవోల సహకారంతో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు నాబార్డ్ ఏజీఎం అనంత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లెలగడ్డలో సీడ్ స్వచ్ఛంద సంస్థ, జనవికాస సంస్థ లీడ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో నిర్వహి...చిన గిరిజన రైతు ఉత్పత్తిదారుల అవగాహన సద... జీఎం హాజరయ్యారు. వ్యవసాయ ... రైతులకు ...

సిద్దిపేట వార...

...సాయంతో గిరిజనుల జీవితాల్లో వెలుగు...

సాక్షి 24|7

సోమవారం 10-4-2017

సిద్దిపేట



# గిరి'జనం'లో వెలుగు

- జీవనానికి ఆధారం 'మాతోట' పథకం
- ఎలాంటి నీటి వసతి లేకుండానే పండ్ల తోటలు
- వర్షాధార భూముల్లోనూ మామిడి పంటల సాగు
- అంతర పంటలతో అదనపు ఆదాయం
- వ్యవసాయంపై పట్టు సాధిస్తున్న గిరిజనులు

# గిరి'జనం'లో వెలుగు

| | |
|---|---|
| ఈ పథకానికయ్యే ఖర్చు : రూ.2కోట్లు | |
| పథకం వర్తింపు : 16 గిరిజన తండాలు | |
| ఎంపిక చేసిన భూమి : 862 ఎకరాలు | |
| ఎంపిక చేసిన రైతులు : 862 మంది | |

స్వయం ఉపాధికి రుణాలు..

నీటి కరువును జయించేందుకు బిందు సేద్యం..

అంతర పంటలు.. సేంద్రియ వ్యవసాయం..

సహకారం సంఘం ఏర్పాటు..

బంజరు భూములను సాగులోకి ...

# 'మాతోట'తో గిరిజనులకు ల...

# గిరిజనుల ఉపాధికి పండ్లతోటల పెంపకం

నాబార్డు జీఎం తులిక పంకజ్

హుస్నాబాద్ రూరల్:



మల్‌చెర్వు తండాలో మామిడి తోటను...

ఇంటి పంటలే ఆరోగ్యానికి రక్ష

సాక్షి

# వెలుగులు

బతు... బాటసా...